| | | | |
|---|---|---|---|
| <?xml version="1.0" ?> | | | |
| <?xml-stylesheet type="text/css" href="home.css"?> | | | |
| <Doc id="tel-w-media- | TE00001 | " | lang="Telugu"> |
| <Header type="text"> | | | |
| <encodingDesc> | | | |
| <projectDesc> | CIIL-Telugu Corpora, Monolingual Written Text | | </projectDesc> |
| <samplingDesc> | Simple written text only has been transcribed. Diagrams, pictures, tables and verses have been omitted. Samples taken from page 10-11, 14-15, 20-21, 24-25, 30-31, 34-35, 40-41, 44-45, 50-51 | | </samplingDesc> |
| </encodingDesc> | | | |
| <sourceDesc> <biblStruct> <source> | | IGML | |
| | <category> | Social Sciences | </category> |
| | <subcategory> | Political Science | </subcategory> |
| | <text> | Book | </text> |
| | <title> | అర్ధశతాబ్ద కాలంలో ఆంధ్రుల పైని అక్టోబరు విప్లవ ప్రభావం | </title> |
| | <vol> | | </vol> |
| | <issue> | | </issue> |
| </source> | | | |
| <textDes> | | | |
| | <type> | | </type> |
| | <headline> | | </headline> |
| | <author> | కంభంపాటి సత్యనారాయణ | </author> |
| | <translator> | | </translator> |
| | <words> | 2813 | </words> |
| </textDes> | | | |
| <imprint> | | | |
| | <pubPlace> | India-Madras | </pubPlace> |
| | <publisher> | వికాస సాహితి | </publisher> |
| | <pubDate> | 1973 | </pubDate> |
| </imprint> | | | |
| <idno type="CIIL code"> | | 4816 | </idno> |
| <index> | | TE00001 | </index> |
| </biblStruct> </sourceDesc> | | | |
| <profileDesc> <creation> | | | |
| | <date> | 25-Nov-2010 | </date> |
| | <inputter> | H.S.Rupa | </inputter> |
| | <proof> | | </proof> |
| </creation> | | | |
| <langUsage> | | Telugu | </langUsage> |
| <wsdUsage> | | | |
| <writingSystem id="ISO/IEC 10646">Universal Multiple-Octet Coded Character Set (UCS). </writingSystem> | | | |
| </wsdUsage> | | | |
| <textClass> | | | |

| | | |
|---|---|---|
| <channel mode="w"> | print | </channel> |
| <domain type="public"> | | </domain> |
| </textClass><br></profileDesc><br></Header> | | |
| <text><body> | | |
| <p> | భూమిపై హక్కు మొదలైన సమస్య లెలా పరిష్కరింపబడ్డాయో తెలియజేస్తూ రచయిత యిలా వ్రాశారు: | </p> |
| <p> | “భూమి యావత్తు ప్రజలదై, దాని నాశ్రయించి పనిచేయువారిచే పాలింపబడుచున్నది. సంఘమే పొలములకు అవసరమగు పనిముట్లు, విత్తనములు వగైరా పరికరములను యిచ్చును. పనిచేయువారు ప్రత్యేకముగా గాని, పరపతి సంఘముల మూలముగా గాని ఇట్టి ఏర్పాట్లు చేసికొనవచ్చును. ఒకరిచేత పని చేయించుట యనునది లేదు .... | </p> |
| <p> | “పట్టణ పరిపాలన సంఘము వారు ఖాళీ స్థలములను స్వాధీనము చేసికొని, ఇండ్లులేని వారికి, యిరుకులో నుండు వారికిని. ఆనారోగ్య స్థలములలో నుండు వారికిని సమానముగా పంచి యిచ్చెదరు. | </p> |
| <p> | “పని లేనప్పుడు పని చేయునప్పటి జీతమును సర్కారు వారిచ్చెదరు .... | </p> |
| <p> | “అన్ని చోట్ల క్రొత్త కళాశాలలు, క్రొత్త పద్ధతులు ఉత్పన్నమగుచున్నవి.... బిడ్డలకు చదువు చెప్పించుటకు తల్లి దండ్రులకు తగిన సౌకర్యము లేర్పరుపబడును.... సంవత్సరమునకు కొన్ని వారములు ప్రతి మనుష్యుడును విరామమును బొందగలడు. గర్భవతియగు ప్రతి స్త్రీయును ప్రసవించక పూర్వము 6 వారములును, తరువాత 8 వారములును ఉచితముగా రాజ్యాంగముచే బోషింపబడును.” | </p> |
| <p> | జార్ పరిపాలనలో బానిస స్థితియందున్న వివిధ జాతుల ప్రజలకు సోవియట్ ప్రభుత్వం స్వయంనిర్ణయాధికార మీయడాన్ని కొనియాడుతూ, డాక్టరు పట్టాభి యిలా వ్రాశారు: | </p> |
| <p> | జాతులకు స్వయం నిర్ణయాధికారం | </p> |
| <p> | “కావున, సోవియట్ల అభిమతమును అనుసరించి, వారిచే నియమింపబడిన మంత్రివర్గం వారు, యీ దిగువ ధర్మములను ప్రచారము చేయుచున్నారు: | </p> |
| <p> | “1. రష్యాలోని ప్రజలకు సర్వసమత్వము, స్వామత్యము.” | </p> |
| <p> | “2. వ్యక్తత గలిగిన ప్రతి ప్రజా కూటమునకును (జాతికి అని అర్థం.. రచ.) స్వయంనిర్ణయ ధర్మమును అనుసరించి అవసరమైతే ప్రత్యేక రాజ్యాంగ విధానములు గూడ నియ్యవలెను. | </p> |
| <p> | “3. జాతి మత భేదములపై నాధారపడి యుండని ప్రత్యేకపు హక్కులును, ప్రత్యేకపు న్యూనతలును సహింప బడవు. | </p> |
| <p> | “4. రష్యా దేశములో నివసించుచు, అల్పసంఖ్యాకులుగా నుండు జాతి, మత వర్గముల వారెల్లరు స్వేచ్ఛగా అభివృద్ధి చెందవలెను.” | </p> |
| <p> | బోల్షివిక్కులు “భావ ప్రచారమునకై శ్రమ చేయుదురే గాని. ప్రాంత వ్యాపకమునకు ఎంత మాత్రము కోరిక లేదు” అని పేర్కొంటూ, ఇందుకు తార్కాణంగా సకల జాతుల ప్రజలకు | </p> |

| | | |
|---|---|---|
| | స్వయంనిర్ణయాధికారమిచ్చే సోవియట్ డిక్రీని రచయిత తన వ్యాసంలో యధాతథంగా పొందుపరచారు. | |
| <p> | సోవియట్ వ్యవస్థను డాక్టరు పట్టాభి సీతారామయ్య ఎంతగా మెచ్చుకున్నారంటే, ఆనాడు సోవియట్ అభిమానులు ఉత్సాహాతిశయంతో వ్యాప్తి చేసిన అతిశయోక్తుల్ని సైతం విడిచిపెట్టకుండా తన వ్యాసములో పేర్కొన్నారు, ఉదాహరణకు, రష్యాలో కార్మికులకిచ్చే కనీస వేతనం 150 రూపాయలు; గరిష్ఠ వేతనం 210 రూపాయలట: అక్షరాభ్యాసం మొదలు పట్టా పరీక్ష వరకు చదువు ఉచితంగా చెప్పేవారట. లెనిన్, ట్రాట్స్కీలు వారాని కొకసారి శని, ఆది వారాలలో శరీర శ్రమ చేసే వారట; 20 సంవత్సరపు లోపు వారెవరూ కూలి చేయకూడదట! ఎక్కడో ఒక చోట, చదువుకోవాలట! రైళ్ళలో ప్రయాణాలకు ఎవరూ డబ్బీయ నక్కరలేదట! ఉత్తరాలకు తపాలా ఖర్చులు లేవట! | </p> |
| <p> | ఈ అతిశయోక్తులు సోవియట్ యూనియన్ పట్ల రచయిత యొక్క అభిమానాన్ని తెలియజేస్తాయి. 1944 శ్రీ ఉప్పల లక్ష్మణరావు గారు తన గ్రంథానికి “సోవియట్ యూనియన్ భూతల స్వర్గం” అని పేరు పెట్టినప్పుడు 1921 లో డాక్టరు పట్టాభిగారు పై అతిశయోక్తు లన్నిటినీ పొందుపరచడంలో ఆశ్చర్యమేమి లేదు. | </p> |
| | | |
| <p> | “నికాలాయ్ లెనిన్” | </p> |
| <p> | ప్రతిరోజు పత్రికా కార్యాలయానికి వచ్చే జాతీయ అంతర్జాతీయ వార్తలను ఎడిట్ చేయడంతోబాటు, విదేశాలనుండి వచ్చే పత్రికలను, కరపత్రాలను, పుస్తకాలను శ్రద్ధతో ఆయన చదివే వారు. ముఖ్యంగా లండన్‌నుంచి రకరకాలైన శీర్షికలతో వచ్చే కమ్యూనిస్టు సాహిత్యం ఆయన దృష్టిని ఆకర్షించేది. అవి చదువుతూంటే తన ఆసక్తికి అవధులుండేవి కావని ఉత్సాహంతో ఆయన నాతో సంభాషిస్తూ చెప్పారు. రష్యాలో జరిగిన మొట్టమొదటి సోషలిస్టు విప్లవాన్ని గురించి తాను చదివి తెలుసుకొన్న విషయాలను క్రోడీకరించి, “నికొలాయ్ లెనిన్” అనే పుస్తకాన్ని ఆయన ఇంగ్లీషులో వ్రాశారు. అది 1921లో గణేష్ అండ్ కంపెనీ వారిచే ప్రచురించబడింది. ఆ పుస్తకం చదువుతూంటే, సోషలిజం పట్ల, సోషలిస్టు వ్యవస్థ పట్ల రచయితకు ఎంత అచంచలమైన విశ్వాస ముండేడిదో బోధపడుతుంది. | </p> |
| <p> | లెనిన్ పూర్తి పేరు వ్లాదిమిర్ ఇల్యిచ్ లెనిన్. అంతే గాని, నికొలాయ్ లెనిన్ కాదు. రహస్య జీవితం గడిపేటప్పుడు ఆయన “నికొలాయ్” అనే పేరు పెట్టుకున్నారు. చాలాకాలం వరకు అదే స్థిరపడి పోయింది. అందుచేత రచయిత కందిన సాహిత్యంలో కూడా ఆ పేరే ప్రాచుర్యంలో ఉండియుండాలి. | </p> |
| <p> | “మానవ పురోగతిలో ఒక మైలు రాయి” | </p> |
| <p> | రష్యా విప్లవాన్ని గురించి రచయిత తన గ్రంథంలో యిలా వ్రాశారు: | </p> |
| <p> | “1917లో రష్యా విప్లవం మానవ పురోగతిలో ఒక స్పష్టమైన మైలు రాయి అని చెప్పవచ్చు… బాల్యావస్థలో నున్న సోవియట్ రిపబ్లిక్కు పయనించ వలసిన మార్గం అపాయాలతో నిండి యుందనే విషయాన్నెవరూ కాదనలేరు. ముందు ముందు అది తన గమ్యాన్ని చేరుకొనేందుకు సాగించవలసిన ప్రయాణంలో యింకా యెక్కువ బాధలు అనుభవించవలసి రావచ్చు; ఇంకా యెక్కువ ‘రక్త స్వేదం’ చిందించవలసి రావచ్చు. అయినప్పటికీ, మన మొక విషయ మంగీకరించాలి. అదేమంటే, స్లావ్ జాతి | </p> |

| | | |
|---|---|---|
| | విముక్తి ఆధునిక భావాల ధోరణిని పూర్తిగా మార్చివేసింది; రానున్న తరాలపై దాని ప్రభావం పడితీరుతుంది. ” | |
| <p> | రష్యా విప్లవం యొక్క అంతర్జాతీయ స్వభావాన్ని సైతం గుర్తించిన రచయిత ఇంకా యిలా తెలియజేశారు: | </p> |
| <p> | “మహోన్నతమైన విప్లవ చైతన్యంతో ఉత్తేజం పొందిన ఈ యువ ప్రజానీకం నుంచి మహాశక్తివంతమైన యీ ప్రజల నుంచి నూతన జీవవాహినులు ప్రపంచంలోని యితర దేశాలకు కూడా ప్రవహిస్తాయి; సకల దేశాల్లోని స్త్రీ-పురుష కార్మికుల విశ్వాసాలను, ఆత్మ చైతన్యాన్ని పటిష్టం చేస్తాయి. వారంతా కమ్యూనిస్టు పతాకం క్రింద, ఇదివరకే అనేక ఘన విజయాలను సంపాదించి పెట్టిన పతాకం కిందా ఐక్యమయ్యేటట్లు అవి చేస్తాయి.” | </p> |
| <p> | రష్యా అప్పటికింకా జీవన్మరణ పోరాటంలో ఉండగానే పెట్టుబడి రాజ్యాలదురాక్రమణ నుంచి అది పూర్తిగా విముక్తి కాకముందే, యితర దేశాలకు కూడా దాని సందేశం చేరి తీరుతుందని ఈ యువ జర్నలిస్టు ఎలా ఊహించ గలిగారో! భవిష్యత్తుపట్ల ఆయనకంత విశ్వాస మెలా ఏర్పడిందో! 46 సంవత్సరాల క్రిందట ఆయన చెప్పిన జోస్యం యీనాడు నిజమయింది. సోషలిజం నేడొక ప్రపంచ వ్యవస్థగా రూపొంది, దినదినర్ధమానమవుతోంది. ప్రపంచ పరిణామాలను తీర్చి దిద్దడంలో అది నిర్ణాయక పాత్ర వహిస్తోంది. | </p> |
| <p> | విప్లవం విజయవంతం కాగానే సర్వసమగ్రమైన పరిపాలనా వ్యవస్థ రష్యాలో ఏర్పడనందుకు పెట్టుబడిదారీ ప్రచారకు లానాడు ఆక్షేపించేవారు. వారికి శ్రీ కృష్ణారావు యిలా జవాబు చెప్పారు: | </p> |
| | | |
| <p> | దీని అర్థం రచయిత శాస్త్రీయమైన వర్గ దృష్టితో యీ నవలను రచించారని కాదు. అట్టడుగున పడివున్న గ్రామీణ శ్రామికుల్ని, ముఖ్యంగా అస్పృశ్యుల్ని జాతీయోద్యమంలో సమీకరించడమే వీరి లక్ష్యం. | </p> |
| <p> | జైలునుంచి వీరు విడుదల ఆయాక, 1922లో “మాలపల్లి” ప్రచురింపబడింది. ఆ తర్వాత మూడు పునర్ముద్రణలు వెలువడ్డాయి. మొదటి కూర్పులో లేని నాల్గవ భాగం మిగతా కూర్పులలో చివర చేర్చబడింది. మొదటి కూర్పును ప్రభుత్వం నిషేధించింది. కాని, రహస్యంగా అన్ని ప్రతులూ అమ్ముడుపోయాయి. ఆ తర్వాత, సహాయ నిరాకరణోద్యమం విజయం సాధించినట్లు చిత్రిస్తూ వ్రాసిన నాల్గవ భాగంతో వెలువడిన రెండవ కూర్పు నిషేధంబడలేదు. అది 1935 లో ఇంటర్మీడియెట్కు పాఠ్యగ్రంథంగా కూడ ఉండేది. | </p> |
| <p> | కథా సారాంశం | </p> |
| <p> | “మాలపల్లి” కథ క్లుప్తంగా యిది: రామదాసు “మాల దాసర్లు” అని పిలవబడే హరిజన కూలానికి చెందిన వాడు: రామానుజ మతం బోధిస్తూ, కొద్దిపాటి భూవసతితో తానూ, భార్య, యిద్దరు కొడుకులు, ఒక కూతురు జీవయాత్ర సాగిస్తూ ఉండేవారు. పదహారేండ్ల పాలేరుతో సహా, మొత్తం కుటుంబం నడుం వంచి శరీరశ్రమ చేసేవారు. | </p> |
| <p> | పెద్దకొడుకు వెంకట దాసు తండ్రికి సహాయంగా సొంత భూమిలో సేద్యం చేసేవాడు. రెండవ కొడుకు | </p> |

| | | |
|---|---|---|
| | సంగ దాసు ఒక పెద్ద భూస్వామివద్ద పాలేరు. కూతురు జోతి పొలానికి అన్నం తీసుకెళ్ళడం మొదలైన చిన్న పనులు చేస్తూ ఉండేది. భార్య మాలక్ష్మి పరమసాధ్వి. పాలేరు అప్పా దాసు యించుమించు కుటుంబ సభ్యుడు. చౌదరయ్య 800 యకరాల భూస్వామి. పేదలపై అతని అత్యాచారాలకు మేరలేదు. అతని కిద్దరు కొడుకులు: వెంకటయ్య, రామానాయుడు. చౌదరయ్య చేసే అత్యాచారాలను ప్రతిఘటించేందుకు సంగ దాసు హరిజన కూలీలను సంఘటితపరచి. వారిలో చైతన్యం కలిగించి. సమ్మెలకు నాయకత్వం వహించడం. అతని కృషికి రామానాయుడు సకల విధాల సహాయం చేయడం, ఒకనాడు భూస్వామి చౌదరయ్య సంగ దాసు తలపై గట్టిగా కొట్టడంవల్ల అతడు మరణించడం. అతని స్మృతి చిహ్నంగా "సంగ పీఠం" గ్రామంలో నెలకొనడం, తక్కెళ్ళ జగ్గడు అనే మూరు పేరుతో వెంకటదాసు ధనికుల ఆస్తిని కొల్లగొట్టి పేదలకు పంచిపెట్టే ఉద్యమానికి నాయకత్వం వహించడం. పోలీసులకూ, ఈ "సంతాను"లకూ మధ్య జరిగిన సాయుధ ఘర్షణలో వెంకట దాసు గాయపడి పట్టుపడటం, తండ్రి రామదాసు ఒక వ్యాజ్యంలో యావదాస్తిని చౌదరయ్యకు స్వాధీనం చేయవలసి రావడం, "ధర్మ కన్నాల"తో సంబంధం ఉందని రామ దాసును, మహాలక్ష్మిని పోలీసులు అరెస్టుచేసి సెటిల్మెంటులో నిర్బంధ కూలీలుగా పనిచేయించడం; సెంట్రల్ జైల్లో శిక్ష అనుభవిస్తున్న వెంకట దాసుకు పరిచర్యల కోసం తల్లీ, తండ్రీ కొంతకాలం అక్కడుండటం; వెంకట దాసు మహాలక్ష్మిల మరణం; సంగపీఠం కృషి ద్విగుణీకృతం కావడం; ప్రజా ఉద్యమం ఫలితంగా స్వరాజ్య సిద్ధి; వయోజన వోటింగు ద్వారా ప్రజాప్రతినిధుల ఎన్నిక; కార్మిక సంఘాల కార్యక్రమం—యివీ "మాలపల్లి" నవలలోని ముఖ్యాంశాలు. | |
| <p> | దీన్నే రచయిత "సంగ విజయం" అని కూడా పిలిచారు. సంగదాసు నడిపిన కార్మికోద్యమం స్వాతంత్ర్యాన్ని సాధించడంలో సఫలీకృత మయిందని రచయిత భావం. అయితే, వెంకట దాసు నడిపిన "ధర్మకన్నాల" ఉద్యమం విఫల మయిందనడానికి వీల్లేదు. ఆ ఉద్యమంవల్ల లభించిన సొమ్ము "సంతాను"లకు పంచిపెట్టబడ్డంతోబాటు పది లక్షల రూపాయలు సంగ పీఠానికి విరాళంగా కూడా లభించింది. | </p> |
| <p> | ఈ విధంగా, "మాలపల్లి" సహాయ నిరాకరణోద్యమాన్నీ, కార్మికోద్య మాన్నీ, "ధర్మకన్నాల" ఉద్యమాన్నీ మేళవించి, వీటన్నిటి ఫలితంగానే స్వాతంత్ర్యం లభించినట్టు చిత్రించింది. ఇదెంత అశాస్త్రీయ చిత్రణ అయినా, ఆంధ్ర జాతీయోద్యమ చరిత్రలో మొట్టమొదటిసారిగా యీ నవల శ్రామిక సమస్యలకు ప్రాధాన్యమిచ్చింది. ఇది రష్యా విప్లవం యొక్క ప్రభావమని స్పష్టంగా చెప్పవచ్చు. | </p> |
| | | |
| <p> | "1. ఉండ నిల్లా పండ నేలా – వండ పొయ్యా దండానియ్యా- అండ లేకా మాలా లెండేరు – ఓ సంగ బావా దండనుండా పస్తు లుండేరు. | </p> |
| <p> | 2. చేతామంటే కూలీ లేదు- పోదామంటే నాలీలేదు, బిచ్చమంటే మాలీ గాదురా- ఓ సంగ దేవా దేవుడీకె జాలిలేదురా. | </p> |
| <p> | 3. "తినబోతే మెతుకే సున్నా- కట్టబోతే గుడ్డేదన్నా? తాగబోతే నీళ్లే సున్నరా ఓ లోకాసంగా పిల్చ బోతే గాలే సున్నారా. | </p> |

| | | |
|---|---|---|
| <p> | 5. “ఆసామిలా చెరణా కోలా- పోలీసులా పోడూ చాలా- యింత కంటే జైలూ మేలేరా ఓ గురునాథా మా జీవనమే మాకే గోలరా. | </p> |
| <p> | 6. “మొక్కాబోతే గుళ్లే లేవు, యెక్కాబోతే బళ్ళే రావు- కుడవ పూట కూళ్ళే లేవురా ఓ జ్ఞానా సంగా జదువనైనా బళ్లే లేవురా” | </p> |
| <p> | తక్కెళ్ళ జగ్గని ధర్మ బోధలు | </p> |
| <p> | వెంకట దాసు నాయకత్వం క్రింద వ్యాప్తి చెందే “ధర్మ కన్నాల” ఉద్యమాన్ని గురించి ప్రజల్లో ప్రచారం చేసేందుకొక బుర్రకథ ఆ నాడు ప్రబోధ సాధనంగా ఉండేది. అందులో అది కాలం నుంచి నేటివరకు మానవ సమాజం యొక్క పరిణామాన్ని వివరించి, బీద ప్రజల కర్తవ్య మేమిటో రచయిత తెలియ జేశారు. ప్రాచీన యుగంలో వర్గాలు గాని, వర్గ పోరాటాలు గాని లేకుండా, ప్రజలు సోదరులవలె జీవించేవారని చెబుతూ, కవి అనాటి పరిస్థితుల్ని యిలా వర్ణించారు: | </p> |
| <p> | “ఆది కాలమున అందరు జనులు అన్నదమ్ము లండి, | </p> |
| <p> | నదులు వనంబులు నానా మృగములు నాల్గు సంద్రములును, | </p> |
| <p> | కొండలు బండలు జలములు పొలములు గుంటలు సెలయేళ్లు | </p> |
| <p> | కాయలు, పండ్లు పాడి పంటలు ఘనమయినా యిండ్లు, | </p> |
| <p> | అంతరువులా భేదము లేక అందరి సొమ్మండి, | </p> |
| <p> | గుడవా గట్టా వొకరికి బెట్టా కొదవే లేదండి, | </p> |
| <p> | నా నీ భేధము లేక లోకము నడుస్తు వుండేది. | </p> |
| <p> | మనసు లోపల చీకు చింతలు మందుకైన లేవు. ” | </p> |
| <p> | ఆ తర్వాత యేర్పడ్డ వర్గ సమాజంలో ప్రజల బాధలను యిలా వర్ణించారు; | </p> |
| <p> | “ఎక్కడ జూచిన పోటీలండి యెక్కడ కలవరమే, | </p> |
| <p> | సన్మార్గంబున జీవయాత్రలు నలుపుట దుర్ఘటము; | </p> |
| <p> | లోకమందున చక్రవర్తియై లోభు డేలుచుండు. | </p> |
| <p> | లోకములోని ద్రవ్యమంతయు లోభుల పరమయ్యె; | </p> |
| <p> | అంతా నాదే అంతా నాదే అందురు జనులండి. | </p> |
| <p> | అంతా మనదే యనెడు రోజులు అంతరించెనండి. | </p> |
| <p> | భాగ్యవంతులకు బీదలెల్లరు బానిస లయినారు. | </p> |
| <p> | పొద్దుగూకులు చాకిరి చేస్తురు బొక్కుడు కూటికిగా, | </p> |
| <p> | ఎంత చేసిన తృప్తి లేదయా యజమానులకెల్ల, | </p> |
| <p> | రోగం రానీ నొప్పి రానీ నాగా దప్పదయా. ” | </p> |
| <p> | ఈ పరిస్థితిని అంతమొనర్చి లోకంలో “కృత యుగ” ధర్మాన్ని నెల కొల్పాలని, యిందుకు శ్రామికులు ఐకమత్యంతో పోరాడాలనీ కవి బోధించాడు; | </p> |
| <p> | “కూలికి విలువగలదని మీరు గుట్టు తెలుసుకొండి | </p> |
| <p> | కూలికి దగిన విలువ పుచ్చుకొనే కూలికి మరి పొండి. | </p> |

| | | |
|---|---|---|
| <p> | వీళ్ళకూలికి వొప్పుకొంటిరా నెనరు చెరవుకొంద్రు | </p> |
| <p> | పనివారందరు యేకమైతిరా ప్రపంచమే మీది. | </p> |
| <p> | ఐకమత్యమే అన్ని పనులకు ఆధారము సుండి. | </p> |
| <p> | శ్రేణులు గట్టి సమ్మెగట్టితే చెల్లును మీ మాట. | </p> |
| <p> | కొట్టావద్దు తిట్టావద్దు కోర్కెలు నెరవేరున్. | </p> |
| <p> | అసహాయ యోగము తరుణము చూచి అవలంబించండి. | </p> |
| <p> | దానికి మిగిలిన మంత్ర తంత్రములు ధరలో లేవండి. ” | </p> |
| | | |
| <p> | **ఆంధ్ర ప్రజా జీవితంపై లెనిన్ ఉపదేశాల ప్రభావం** | </p> |
| <p> | సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జాతీయ స్వాతంత్ర్యం కొరకు పోరాడే పీడిత ప్రజలందరికీ లెనిన్ ఆప్తమిత్రుడు. సామ్రాజ్యవాదుల వలన దోపిడీని ఆయన ఆవేశంతో బహిర్గత మొనర్చారు. పీడిత జాతుల ప్రజలు స్వాతంత్ర్యాన్నీ, ప్రజాస్వామ్యాన్నీ సంపాదించుకోవడ మెలాగో ఆయన తెలియజేశారు. వారి స్వాతంత్ర్య పోరాటాన్ని ఉత్సాహంతో బలపరచారు. | </p> |
| <p> | లెనిన్ 95వ జన్మ దినోత్సవ సందర్భంలో, భారత ప్రజలు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న రోజుల్లో తమ ఆప్రమిత్రుడుగా ఆ పోరాటంపట్ల ఆయన చూపిన ఆసక్తినీ, అభిమానాన్నీ యీరోజు జ్ఞాపకం చేసుకుంటారు. విదేశాల్లో భారత స్వాతంత్ర్య పోరాటాన్ని మరొకరెవరూ లెనిన్ బలపరచినంత ఆర్ద్రతతో బలపరచ లేదనడం అతిశయోక్తి కాదు. | </p> |
| <p> | 1908 లో శ్రీ బాలగంగాధర తిలక్ పై బ్రిటిష్ పాలకులు విధించిన దేశాంతరవాస శిక్షను గర్హిస్తూ లెనిన్ యిలా వ్రాశారు: | </p> |
| <p> | “భారత ప్రజాతంత్రవాదియైన తిలక్ పై బ్రిటిష్ గుంటనక్కలు పరమ ఘాతకమైన శిక్ష విధించారు. కోటీశ్వరుల తాబేదార్లు ఒక ప్రజాతంత్ర వాదిపై తీసుకున్న ఈ ప్రతీకార చర్య బొంబాయిలో వీధి పోరాటాలకు, కార్మిక సమ్మెకు దారితీస్తుంది.” | </p> |
| <p> | లెనిన్ జోస్యం | </p> |
| <p> | ఈ సందర్భంలో లెనిన్ చెప్పిన జోస్యం ఆయన కుశాగ్రబుద్ధికి తార్కాణం. ఆయనిలా వ్రాశారు: | </p> |
| <p> | “భారత దేశంలో కూడా కార్మికవర్గం చైతన్యయుతంగా రాజకీయ పోరాటాలు జరిపే స్థితికి పరిణతి చెందింది. అందుచేత, రష్యన్ నమూనాలో వున్న బ్రిటిష్ పరిపాలన భారత దేశంలో కూలిపోక తప్పదు. భారత దేశంలో చిరకాలంగా కొనసాగుతూన్న బ్రిటిష్ దోపిడీ విధానమూ, ‘ప్రజా స్వామ్యవాదుల’ మనుకొనే యూరపియన్లంతా పెర్షియన్, భారత ప్రజాస్వామ్య ఉద్యమానికి వ్యతిరేకంగా ఇప్పుడు జరుపుతూన్న పోరాటమూ ఆసియా అంతటా లక్షలాది కార్మికుల్ని ఉక్కు మాదిరిగా గట్టిపరుస్తుంది: వారు తమ పీడకులకు వ్యతిరేకంగా పోరాడేటట్లు చేస్తుంది. ఈ పోరాటంలో వారు విజయం సాధించి తీరుతారు.” | </p> |
| <p> | మొదటి ప్రపంచ యుద్ధం (1914-18) తర్వాత అనేక వలస, అర్ధవలస దేశాల్లో విజృంభించిన స్వాతంత్ర్య వెల్లువను గురించి లెనిన్ యీ విధంగా వ్రాశారు: | </p> |

| | | |
|---|---|---|
| <p> | “ఈ దేశాలన్నిటికీ బ్రిటీష్ ఇండియా అగ్రశ్రేణిలో ఉంది. ఆ దేశంలో విప్లవం అతివేగంగా పరిపక్వమవుతోంది. ఎందుచేతంటే, ఒక వైపు పారిశ్రామిక కార్మికుల, రైల్వే కార్మికుల సంఖ్య పెరుగుతోంది. రెండోవైపు బ్రిటిష్ పాలకుల అమానుషత్వం పెచ్చు పెరుగుతోంది; అంతకంతకు తరచు వారు మూక ఉమ్మడి చిత్రవధలకు (అమృత్సర్లో మాదిరిగా), బహిరంగ కొరడా దెబ్బలు మొదలైన చర్యలకు దిగుతున్నారు. ” | </p> |
| <p> | అక్టోబరు విప్లవంచే ఉత్తేజితులైన అనేక మంది భారత విప్లవ కారులు 1920లో సోవియట్ రష్యాకు వెళ్ళారు. వారిని ఉద్దేశిస్తూ లెనిన్ యిలా ఉపన్యసించారు. | </p> |
| | | |
| <p> | రాజకీయ సాహిత్యం | </p> |
| <p> | 1934లో గాంధీ మహాత్ముడు సత్యాగ్రహోద్యమాన్ని ఉపసంహరించిన తర్వాత ఆంధ్రదేశంలో రష్యా విప్లవాన్ని గురించీ, లెనిన్ ఉపదేశాలను గురించీ తెలుసుకోవాలనే ఆకాంక్ష యువకుల్లో బయల్దేరింది. కాంగ్రెసులో అంతర్భాగంగా సోషలిస్టు పార్టీ ఆవిర్భవించింది. లెనిన్ రచించిన “సామ్రాజ్యవాదం” సంక్షిప్త రూపంలో ప్రచురింపబడింది. విశ్వ సాహిత్యమాల (ముంగండ) వారు లెనిన్ “రాజ్యాంగ యంత్రం”, “1905 రష్యా విప్లవం”తో బాటు పామీ దత్తు రచించిన “లెనిన్ ఉపదేశాలు” అనే పుస్తకం, “లెనిన్ జీవిత కథలు” అనే మరొక పుస్తకం ప్రచురించారు. ఇవి విశేషంగా ప్రజాదరణ పొందాయి. కాని బ్రిటిష్ ప్రభుత్వం వీటిని నిషేధించింది. | </p> |
| <p> | కాంగ్రెసు సోషలిస్టు పార్టీ తరపున 1936 నుండి 1939 వరకు నడుపబడిన “నవశక్తి” వారపత్రిక వేలాది పాఠకులకు లెనిన్ ఉపదేశాలను తెలియజేసింది. 1937 లో కొత్తపట్నంలోను. 1938లో మంతెనవారి పాలెంలోను నడుపబడిన రాజకీయ పాఠశాలలో లెనిన్ రచించిన “రాజ్యాంగ యంత్రం-విప్లవం” ఒక పాఠ్య గ్రంథంగా వుండేది. | </p> |
| <p> | రెండవ యుద్ధం జరుగుతున్న రోజుల్లో కమ్యూనిస్టు పార్టీచే స్థాపింపబడిన ప్రజాశక్తి ప్రచురణాలయం అనేక రాజకీయ గ్రంథాలను ప్రచురించింది. లెనిన్ రచించిన “పల్లెటూరి పేదలకు,” “జాతుల సమస్య” అనే అనువాదాలతోబాటు, “మన లెనిన్,” “నేటి రష్యా” “సోవియట్ కమ్యూనిస్టు పార్టీ” అనే పుస్తకాలు కూడ విశేష వ్యాప్తిలోకి వచ్చాయి. లెనిన్ ఉపదేశాలను అవి ప్రజానీకానికి అందజేశాయి. | </p> |
| <p> | యుద్ధానంతరం “ప్రజాశక్తి” దినపత్రిక, ప్రజాశక్తి ప్రచురణాలయం మరింత విస్తృతంగా లెనిన్ ఉపదేశాలను ప్రచారం చేసాయి. “సామ్రాజ్యవాదం,” “ఏమి చేయాలి” అనే ప్రఖ్యాత గ్రంథాలు అనువదించబడి, ప్రచురింపబడినది ఈ దశలోనే, “త్రిలింగ” ప్రచురణ కర్తలు లెనిన్ వ్రాసిన “అంతర్జాతీయత”, “మార్క్స్ ఎంగెల్స్‌లపై లెనిన్”, “లెనినిజం పద్ధతి, సిద్ధాంతం,” “లెనినిజం పునాదులు,” “లెనినిజం: కొన్ని సమస్యలు” అనే గ్రంథాలను తెలుగులోకి అనువదించి ప్రచురించారు. | </p> |
| <p> | 1952లో స్థాపింపబడి, నేటివరకు 500 గ్రంథాలకు పైగా ప్రచురించిన “విశాలాంధ్ర” ప్రచురణాలయం లెనిన్ “సామ్రాజ్యవాదం” (పునర్ముద్రణ) “ఏం చేయాలి” (పునర్ముద్రణ) “అతివాద కమ్యూనిజం” అనే గ్రంథాలతోబాటు, “సోవియట్ కమ్యూనిస్టు పార్టీ చరిత్ర,” “మార్క్సిస్టు, లెనినిస్టు | </p> |

| | | |
|---|---|---|
| | మూలసూత్రాలు," క్లారా జెట్కిన్ "లెనిన్ స్మృతులు" మొదలైన గ్రంథాలద్వారా లెనిన్ ఉపదేశాలను ప్రజానీకంలోకి తీసుకెడుతోంది. | |
| <p> | వీటితోబాటు, మాస్కోలోని విదేశ భాషా ప్రచురణాలయం వారు లెనిన్ వ్రాసిన అనేక ప్రమాణ గ్రంథాలను తెలుగులోకి అనువదించి ప్రచురించారు. అని: "రాజ్యాంగ యంత్రం" "రాజ్యాంగ యంత్రం-విప్లవం", "గ్రామీణ పేదలకు," "జాతులకు గల స్వయంనిర్ణయ హక్కు," "మార్క్సిజం చారిత్రకాభివృద్ధిలో కొన్ని విశిష్ట లక్షణాలు," "సోషలిస్టు భావశాస్త్రము, సంస్కృతి," "శాంతియుత సహజీవనం". | </p> |
| <p> | 'విశాలాంధ్ర' దిన పత్రిక, 'సోవియట్ భూమి' పక్ష పత్రిక దాదాపు 15 సంవత్సరాలుగా లెనిన్ విప్లవ సందేశాన్ని వేలాది తెలుగు పాఠకులకు అందిస్తున్నాయి. ఆధ్రదేశంలో యీ నాడు లెనిన్ పేరు వినని సంస్కారులు లేరనడం అతిశయోక్తి కాదేమో! | </p> |
| <p> | తెలుగు గేయాల్లో లెనిన్ | </p> |
| <p> | అనువాదాలు, వ్యాసాల్లోనే కాక, అనేక గేయాల్లో తెలుగు దేశం లెనిన్ సందేశాన్ని వింటూంది. ఎంతోమంది అభ్యుదయ కవులు లెనిన్‌ని స్తుతిస్తూ గేయాలు వ్రాశారు. | </p> |
| <p> | 1941 జూన్లో సోవియట్ యూనియన్ పై దాడి జరిపిన హిట్లరు మూకలను తరిమి కొట్టడానికి రెడార్మీ ముందుకు కదిలిందన్న వార్త విని. శ్రీ శ్రీ "గర్జించుచు రష్యా, గాండ్రించు రష్యా" అంటూ ఒక గేయం వ్రాశారు. అందులో కొన్ని పంక్తులు: | </p> |
| | | |
| <p> | క్లిష్టమైన అంతర్జాతీయ సిద్ధాంత సమస్యలపై "సోవియట్ భూమి" తరఫున వెలువడుతున్న అనేక కరపత్రాలు తెలుగు ప్రజల్లో వ్యాప్తిలో ఉన్నాయి. | </p> |
| <p> | ముందు ముందు రష్యా, భారత దేశాల మధ్య స్నేహం వృద్ధి చెందేకొద్దీ, తెలుగులో రష్యన్ సాహిత్యం మరింత విస్తృతంగా వ్యాప్తిచెందేటందు కవకాశం ఉంది. | </p> |
| <p> | **ఆంధ్ర దేశంపై రష్యా విప్లవ ప్రభావం** | </p> |
| <p> | రష్యాలో సోషలిస్టు విప్లవం జరిగి 50 సంవత్సరాలు అయింది. ఈ యేడు నవంబరు ఏడవ తేదీన ప్రపంచ దేశాలన్నిటిలో రష్యా విప్లవ స్వర్ణోత్సవం వైభవోపేతంగా జరుగబోతూంది. ఈ 50 సంవత్సరాల్లో సోవియట్ వ్యవస్థ సాధించిన విజయాలను, వివిధ దేశాల ప్రజా ఉద్యమాలపై దాని ప్రభావాన్ని వివిధ దృక్కోణాల నుంచి సమీక్షించడం జరుగుతుంది. | </p> |
| <p> | ఈ సందర్భంలో, స్వర్గీయ ముటూర్ని కృష్ణారావు గారి సంపాదకత్వం క్రింద బందరు నుంచి వెలువడిన "కృష్ణా పత్రిక", మూడున్నర దశాబ్దాల క్రిందట రష్యా విప్లవ విజయాలను ఎలా అంచనా కట్టిందో తెలుసుకోవడం ఆసక్తిదాయక మైన విషయం. ఆనాడు ఆంధ్ర దేశంలో పెల్లుబికిన స్వాతంత్ర్యోద్యమ సందేశాన్ని వాడవాడలకు వ్యాప్తిచేసిన ప్రఖ్యాత జాతీయ పత్రిక, ప్రపంచంలో మొట్టమొదట సోషలిస్టు రాజ్యమైన సోవియట్ యూనియన్ పట్ల ఆసక్తిని, అభిమానాన్ని ప్రదర్శించిందనేందుకు ఆ పత్రిక సంపాదకీయాలు, వ్యాఖ్యలే తార్కాణం. | </p> |
| <p> | రష్యన్ ప్రణాళికలు | </p> |

| | | |
|---|---|---|
| <p> | సోవియట్ యూనియన్ లో మొట్టమొదటి పంచవర్ష ప్రణాళిక 1928లో రూపొందించ బడింది. మూడు సంవత్సరాలలో అది సాధించిన విజయాలు పెట్టు బడిదారీ ఆర్థిక వేత్తలను. రాజనీతిజ్ఞులను సైతం దిగ్భ్రాంతి గొల్పాయి. విదేశీ పాలకులు సోవియట్ సాహిత్యంపై కఠినమైన నిషేధాలను అమలు జరుపుతున్న రోజుల్లో, 1931 డిసెంబరు 12వ తేదీ సంపాదకీయంలో కృష్ణా పత్రిక "రష్యను ప్లాను" అనే శీర్షిక కింది యిలా వ్రాసింది: | </p> |
| | | |
| <p> | ఈ పరివర్తనమునందు మానవోన్నతికి సాధన భూతములైన స్థిరాంశము లెంతవరకు గలవో భావి కాలమే చెప్పగలదు. కాని, మానవ చరిత్ర మర్మములను తెలిసికొన గోరువారు నేడు రష్యను ఉదంతమును పరిశీలించక తప్పదు. ఆంగ్లమున ఈ విషయమై పూర్వపక్ష సిద్ధాంతములలో అనేక గ్రంథాలు వెలువడినవి. కాని, తెనుగున నింతవరకు సరియైన గ్రంథం ప్రచురింపబడి యుండలేదు. నార్ల వెంకటేశ్వరరావు గారీ లోపమును దీర్చుటకు "నేటి రష్యా" యను ఒక పొత్తమును రచించినందు కెంతయు వంద్యులు. ఇది నూరు పుటల చిన్ని పొత్తమగుటచే, రష్యాలో నేడు జరుగుతున్న మార్పులన్నియు తార్కాణముగ నిందుదహరించుట అసంభవము. అయినను ఇందలి విషయాలు స్థాలీపులాక న్యాయంగా రష్యన్ సామ్యవాద స్వరూపాన్ని రుచి చూపించ గలవనుట నిస్సంశయము. ఈ గ్రంథాన్ని పఠించిన పిమ్మట రష్యాను గూర్చి ఎక్కువ గ్రంథాలను చదువుట కాసక్తి కలుగుటయే కాక, ఆ దేశం ఒక్క మారు కన్నులార వీక్షించి వచ్చుటకు మనస్సు ఉవ్విళ్ళూరును. " | </p> |
| <p> | పై వ్యాఖ్యలో "మనవోన్నతికి సాధన భూతములైన స్థిరాంశము లెంతవరకు గలవో (రష్యాలో - రచయిత) భావి కాలమే చెప్పగలదు" అనే సందిగ్ధత మూడు దశాబ్దాల తర్వాత, అనేక అగ్ని పరీక్షలకు తట్టుకొని అఖండ విజయాలు సాధించిన తదుపరి మచ్చుకైన కానరాదు. | </p> |
| <p> | సోవియట్ యూనియన్ను గురించి తెలుగులో ప్రచురించిన మొట్ట మొదటి పుస్తకం "నేటి రష్యా". | </p> |
| <p> | సామ్రాజ్యవాద దేశాలు సోవియట్ యూనియన్ను నానాజాతి సమితి నుంచి బహిష్కరించి, 18 సంవత్సరాలు అంటరాని దేశంగా పరిగణించి, చివరకు ఆ సమితిలో చేర్చుకోడానికి అంగీకరించవలసి వచ్చింది. ఈ ఘటనపై వ్యాఖ్యానిస్తూ "కష్ణా పత్రిక" 1934 సెప్టెంబరు 22 తేది సంపాదకీయంలో ఇలా ఉద్వేగంతో వ్రాసింది: | </p> |
| <p> | "రష్యాకు వెలి తీరింది" | </p> |
| <p> | "ఒక రాజ్యము ఎన్ని విధముల పరిభవింపబడుటకు వీలు కలదో అన్ని విధముల పరిభవింప బడినది. సోవియట్ ప్రభుత్వం ఒక ప్రభుత్వముగా నంగీకరింప బడలేదు. నీతి, ధర్మము, సభ్యత— సర్వము రష్యాలో మంట గలిసిన వనిరి. మానవ సంఘము పునాదులే పెకలించబడినవని ప్రకటించిరి. వివాహ బంధము మూలచ్ఛేదము చేయబడిన దనిరి. మానవుని మానవత్వమే హరించి వేయబడుటచే అసాంఘిక నీతి, ఆ సోవియట్ ప్రభుత్వము ఎంత కాలమో నిలవదని జ్యోతిష్యములు చెప్పిరి. రష్యాలోపల అన్ని వైపుల నుంచియు తిరుగుబాటులు, విప్లవములు, యుద్ధములు చెలరేగి, అరాచకము ప్రబలుతున్నదని కూడ సూచించిరి. ఏ దేశమును గురించియు యిన్ని అసత్య ప్రకటనలు ప్రచురింపబడ లేదు. అన్ని రాజ్యముల వారు రష్యాను దిగ్బంధమును గావించిరి. రష్యాతో | </p> |

| | | |
|---|---|---|
| | వర్తక వ్యాపారమును వదులుకొనిరి. రష్యనులు అంటరాని వారుగ నెంచ బడిరి. రష్యను వార్తా పత్రికలు, రష్యను గ్రంథములు అంటుడు వ్యాధి బీజములుగ నిషేధింప బడినవి. దీని కంతకు కారణములు రెండు. జారు ప్రభుత్వము పోయి రిపబ్లిక్కు ఏర్పడినదని కాదు. ఫ్రాన్స్ రిపబ్లిక్కు, అమెరికా రిపబ్లిక్కు, యుద్ధానంతరము జర్మనీ కూడ రిపబ్లిక్కు, ఇవి యెల్ల సహచర్యమునకు యోగ్యములే యగుతున్నప్పుడు రష్యన్ రిపబ్లిక్కు ఆంక్షకు పాత్రమగుటకు వేరు కారణము గలదు. సామ్య సిద్ధాంతానుగుణ్యముగ సంఘమును తారుమారు చేసి పాటకపు జనము ప్రభుత్వము నేర్పాటు చేయుటయే ప్రధాన కారణము. ఇంతకు పూర్వము సామ్యవాదము సిద్ధాంత రూపేణ యున్నను అయ్యది ఎన్నటికిని ఆచరణయోగ్య మగునని ఎవరును ఊహించ లేదు. ధనాఢ్యుల ప్రభుత్వ మీనాటిది కాదు. అనేక శతాబ్దములనుంచి పాదుకొని పోయిన ప్రభుత్వ విధాన మది. కాలముచే బునీతమైన ప్రభుత్వ మది. పారంపర్యముచే స్థిరత్వము దాల్చిన రాజనీతి యది. సాంఘిక వ్యవస్థలన్నియు దాని చుట్టును బుట్టి పెరిగినవి. నీతులు, మరియాదలు, ఆచారములు, పరిశ్రమలు, వర్తక వ్యాపారములు, ధనాధికారమునందే వర్ధిల్లినవి. "సర్వేగుణాః కాంచన మాశ్రయంతి" అనునది ఆర్యోక్తి అయినది. | |
| | | |
| <p> | గ్రామము లందు, పట్టణములందు ఉన్న పారిశ్రామికుల క్షేమ లాభముల కొరకే అన్ని పనులు నిర్వహించబడుచున్నవి. పొరపాటు లప్పుడప్పుడు జరుగుచున్నను. మొత్తంమీద జనసామాన్యము యొక్క సమిష్టి క్షేమ లాభముల కొరకే సర్వ కార్యములు నిర్వహింప బడుచున్నవి. చిరకాలము నుండి జనులు పడివున్న అధోగతి నుండి వారిని పైకి తీసి ఉద్ధరించుటకు ఆధునిక జ్ఞానము నందు వారిని కూడా భాగస్వాములుగా చేయుటకు ప్రయత్నములు జరిగిన వనుటకు సందియము లేదు." | </p> |
| <p> | సమిష్టి సహకార వ్యవసాయాన్ని గురించి యీ వ్యాసంలో యిలా వ్రాశారు: | </p> |
| <p> | "1917వ సంవత్సరపు విప్లవము వల్ల అంతకు పూర్వము ధనికుల వశమున నుండిన 15 కోట్ల ఎకరముల భూమి రైతుల కొరకు సాగుచేయబడుచున్నది. దేశములో సంఘుస్వామ్య పద్ధతి స్థాపింపబడి, వివిధ కుటుంబములు కలిపిచేయు సమష్టి కృషి, ట్రాక్టరు యంత్ర కృషి స్థాపించబడినవి. ఇతర దేశములందు వాణిజ్య, వ్యవసాయ, పారిశ్రామిక వృత్తులం దుపయోగింపబడు సహకార పద్ధతులెల్ల సంస్కరింపబడి, రాజకీయార్థిక విషయములు సమన్వయము చేయబడిన సర్వసమాన కర్మకర్తృ సహకార సంఘుస్వామ్యము స్థాపింపబడినది." | </p> |
| <p> | విద్య, విజ్ఞానం, సంస్కృతి మొదలైన రంగాల్లో కూడ సోవియట్ యూనియన్ ఎలా పురోగమిస్తోందో రచయిత తెలియదజేశారు. | </p> |
| <p> | సామ్యవాదం | </p> |
| <p> | "సామ్యవాదము" అనే శీర్షికతో, 1935లో వ్రాసిన వ్యాసంలో శ్రీ శివరావుగారు కారల్ మార్క్స ప్రతిపాదించిన అదనపు విలువ సిద్ధాంతంతో సహా శాస్త్రీయ సోషలిస్టు సిద్ధాంతాన్ని వివరించారు. అందులో యిలా వ్రాశారు: | </p> |
| <p> | "కూలివాని కిచ్చుకూలి డబ్బుల విలువ కన్న ఎక్కువ విలువగల పనిని వానిచేత చేయించుట కొరకే | </p> |

| | | |
|---|---|---|
| | యజమాని వానికి కూలి నిచ్చుచున్నాడు. కూలివాడు పుచ్చుకొను కూలి యొక్క విలువకును వాడుత్పత్తిచేయు అర్ధము యొక్క విలువకును గల తారతమ్యపు విలువనే అర్థ శాస్త్రజ్ఞులు ‘మిగులు విలువ’ లేక ‘అదనపు విలువ’ అని పేరు పెట్టియున్నారు. కాయ కష్టము చేయు వారిని- సేవకులనుడు, కూలివాండ్రనుడు, పాలికాపులనుడు, బానిసలనుడు- మొత్తము మీద వారిచేత పనిచేయించుటకు పురిగొల్పునది యీ అదనపు విలువయే. ” | |
| <p> | పెట్టుబడిదార్లకు కార్మికులకు మధ్య జరిగే వర్గ పోరాటంలో పెట్టుబడి దార్లు ఆర్థికంగానే కాక యితర విధాల కూడా ఎలా పెత్తనం చలాయిస్తున్నారో రచయిత యీ క్రింది వాక్యాల్లో వివరించారు: | </p> |
| <p> | “విద్యలు, మతములు ప్రారంభదశలో ఎట్టి సదుద్దేశముతో జనించినను, వానిని యజమానుల కులము వశపరచుకొని, యీ సంఘ సంఘర్షణములో తమ కుపయోగించు శక్తులుగా చేసికొనినది. వేయేల? నాగరక జీవనమెల్ల పెట్టుబడిదారుల వశమైనది. ఈ పెట్టుబడిదారుల సభ్యత నేడు పాశ్చాత్య దేశములందు పరిపక్వ దశలో నున్నది. ధనముగల తరగతులు కొన్ని అధికార పదవి నధిష్టించి సంపద యార్జించు మార్గములను, దాని నుత్పత్తి చేయు సాధనములును మహా యంత్రములను, సంపదలను నలు దిశలకు బంపు సేవలను, మార్గములను, యితర అర్థోత్పాదక పరికర్మల కాధారమగు ద్రవ్యమును తమకు హక్కుగల వానిగ జేసికొనినారు. పోలీసువాని లాఠీ, సైనికుని తుపాకి, మర ఫిరంగి, యుద్ధ నౌక మున్నగు సాధనములెల్ల యీ తరగతి అధికారమును నిలువబెట్టుచుండుట గానవచ్చుచున్నది. లంచము ద్వారా యైననేమి, పశుబలము ద్వారా యైననేమి, అన్ని ప్రభుత్వాధికారములను, చట్ట నిర్మాణ సభలను, పరిపాలక సంస్థలను, న్యాయస్థానములను గూడ యీ తరగతులే వశపరచు కొనినవి. ” | </p> |
| <p> | అదనపు విలువను గురించి రాజ్యాంగ యంత్రాన్ని గురించి మార్క్స్, ఎంగెల్సు ప్రతిపాదించిన సూత్రీకరణలనే రచయిత పై వాక్యాల్లో పొందుపరిచారు. సోషలిజం యొక్క ఆవశ్యకతను గురించి వారిలా తెలియజేశారు: | </p> |

</body></text>
</Doc>